రాష్ట్ర సరిహద్దులోని ఆర్టీఏ చెక్‌పోస్టు ఎత్తివేత

-రవాణాశాఖ కమిషనర్ వెంకట రమణ

జహీరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త: రాష్ట్ర సరిహద్దులో జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారిపై మాడ్గి గ్రామ శివారులో దశాబ్దాల కాలం క్రితం ఏర్పాటుచేసిన రవాణా శాఖ ఆర్టీఏ చెక్‌పోస్టును ఎత్తివేస్తున్నట్లు రాష్ట్ర రవాణ శాఖ కమిషనర్ వెంకటరమణ పేర్కొన్నారు. బుధవారం చెక్‌పోస్టు వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని సరిహద్దుల్లో ఉన్న ఆర్టీఏ చెక్ పోస్టులను ఎత్తేవేస్తూ గత రెండు నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని మంత్రి వర్గం నిర్ణయించిందన్నారు. ఆర్టీఏ సేవలు ఆన్‌లైన్‌లోకి మారడం వలన చెక్ పోస్టుల అవసరం లేకుండా పోయిందని, ఫలితంగా చెక్‌పోస్టులను ఎత్తేస్తున్నట్లు పేర్కొన్నారు. లారీల యజమానులు రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న తరుణంలో తమ సరుకు రావాణ వివరాలన్నీ ఆన్‌లైన్‌లోనే పొందుపర్చి వేబిల్ తీసుకుని రాష్ట్రంలోకి ప్రవేశించాలన్నారు. చెక్‌పోస్టులో పని చేసిన సిబ్బందిని రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ కార్యాలయంలో రిపోర్ట్ ఏయాలని ఆదేశించారు.

ఎంపి రఘునందన్‌రావును కలిసిన బిజెపి నాయకులు

వర్గల్, అక్టోబరు 22 (ప్రభాతవార్త): మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావును బుధవారం వారి నివాసంలో వర్గల్ మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపిని కలిసిన వారిలో బిజెపి వర్గల్ మండల అధ్యక్షుడు బొల్లిపల్లి తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, కార్యవర్గ సభ్యుడు ఎర్రవల్లి శ్రీనివాస్‌రెడ్డి, వేలూరు బూత్ అధ్యక్షుడు బాబుగౌడ్, నాయకుడు కటిక రాజేశ్‌లు ఉన్నారు.

ఎంపి రఘునందన్‌రావుతో బిజెపి నాయకులు

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి

అప్పుడు మామా అల్లుడు చేసిన అప్పులు తీరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కార్మికశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

మామ కెసిఆర్ సిఎంగా అల్లుడు హరీష్‌రావు ఆర్థికశాఖ మంత్రిగా ఉన్న సమయంలో బాగా అప్పులు చేశారు. ఆ అప్పులు ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ కడుతుందని రాష్ట్ర కార్మికశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే హరీష్‌రావు,ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ హైమావతితో కలిసి పంపిణీచేసి మాట్లాడారు.రాష్ట్ర సర్కార్ 5 నుంచి 10 వేల కోట్ల అప్పులు కడుతుందన్నారు. కాళేశ్వరం కట్టి బిఆర్ఎస్ సర్కార్ ఖజానా ఖాళీ చేసిందన్నారు. గతంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కాంగ్రెస్ సర్కార్ రాగానే అర్హులకు కొత్త రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం అందిస్తున్నామని సిద్దిపేట జిల్లాలోనే 26 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో గూడు లేని పేదలకు గత సర్కార్ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేదు కానీ కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు.కాంగ్రెస్ సర్కార్‌కు ఇంకా మూడేళ్ల సమయం ఉందని అప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, తహసీల్దార్లు పాల్గొన్నారు.

కాలినడకన సభకు చేరుకున్న మంత్రి...

దుబ్బాక, (అక్బర్‌పేట భూంపల్లి), అక్టోబర్ 22, ప్రభాతవార్త : ఇరు వర్గాల తోపులాటతో మంత్రి వివేక్ వెంకటస్వామి కారు దిగి కాలినడకన సభకు చేరుకున్నారు. సిద్దిపేటజిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని నగరం స్టేజీ వద్ద ఉన్న రామలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి జిల్లా ఇన్చార్జ్ వెంకటస్వామి హాజరయ్యారు. సభ ప్రారంభానికి ముందుగానే ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సభ వద్దకు చేరుకున్నారు. తరువాత మంత్రి వెంకటస్వామి తన కాన్వాయ్ తో ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకోగా కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి వెంట వెళ్లడానికి ప్రయత్నించరు. అప్పటికే అక్కడ మోహరించి ఉన్న టిఆర్ఎస్ నాయకులు లోపలికి వెళ్లాలని ప్రయత్నించగా పోలీసులు ఇరు వర్గాలను ఆపడానికి ప్రయత్నించారు. ఇరు వర్గాల మధ్యలో పోలీసుల బందోబస్తుతో సభ ప్రశాంతంగా సజావుగా జరిగింది.

విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించండి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న అంబేద్కర్ సంఘం నేతలు

చిన్నశంకరంపేట, అక్టోబరు 22,ప్రభాతవార్త: దళితుల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహ ఏర్పాటుకు చిన్న శంకరంపేటలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని బుధవారం అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచందర్, అడిషనల్ కలెక్టర్ నగేష్‌కు వినతిపత్రం అందించారు. పట్టణంలో విద్యుత్తు ఉప కేంద్రం వద్ద ఉన్న సర్వే నంబర్ 345లోని 5 గుంటల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో జైభీమ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, ఎమ్మార్పీఎస్ నాయకుడు మురళి, సాయిలు ఉన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన అంతా

సగం సగం.. ఆగం ఆగం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన అంతా సగం సగం.. ఆగం ఆగంలా ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రం లోని మార్కెట్ యార్డులో బుధవారం మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించడంతో రైతులకు తీరని నష్టం జరిగిందన్నారు. ఇప్పటికే మార్కెట్ యార్డులో 14 వేల క్వింటాళ్ల మొక్కజొన్నలు దళారుల పాలయ్యాయని తెలిపారు. ప్రతి ఎకరాకు 18 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం కొత్త నిబంధన పెట్టడం సరికాదన్నారు.పండిన పంట అంతా కొంటాం బోనస్ ఇస్తామని చెప్పే రేవంత్‌రెడ్డి ఎందుకు కోతలు పెడుతున్నారని మండిపడ్డారు. మొక్కజొన్న కొనుగోలు మీద పెట్టిన నియంత్రణ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అలాగే పండించిన ప్రతి మొక్కజొన్న గింజను పూర్తిగా కొనుగోలు చేయాలన్నారు. రుణమాఫి, రైతుబంధులో కోతలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. మిగిలిపోయిన రుణ మాఫీని ప్రభుత్వం తక్షణమే పూర్తిచేసి అన్ని పంటలకు బోనస్ ఇవ్వడం తోపాటు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో సివిల్‌సప్లై డిఎం ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణు గోపాల్‌రెడ్డి, మార్కెట్‌శాఖ అధికారులు పాల్గొన్నారు. అనంతరం చిన్నకోడూరు మండలం పెద్దకోడూరులో నిర్వహించిన మండల విద్యాధికారి యాదవరెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న హరీష్‌రావు

రాష్ట్రంలో మొదటి పత్తి కొనుగోలు కేంద్రం హుస్నాబాద్‌లోనే

రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో మొదటి పత్తి కొనుగోలు కేంద్రాన్ని హుస్నాబాద్‌లోనే ప్రారంభించుకున్నామని రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం పట్టణ శివారులోని గోమాత పత్తి మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి, అధికారులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌లను ఆదేశించిందన్నారు. రైతులు తీసుకొచ్చిన పత్తిలో తేమశాతాన్ని పరిశీలించారు.అనంతరం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా టపాస్ కిసాన్ మొబైల్‌యాప్ ఆన్‌లైన్ ఓటీపీ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సూచిస్తుందని, రైతులు ఆ కేంద్రానికి వెళ్లి పత్తిని మద్దతు ధరకు అమ్ముకోవచ్చన్నారు. తెలంగాణలో మొదటి పత్తి కొనుగోలు కేంద్రాన్ని హుస్నాబాద్‌లో ప్రారంభించుకున్నామన్నారు. పత్తికి రూ. 8,100 మద్దతు ధర ఉందని, ఈసారి భారీ వర్షాలు పడడం వల్ల కొంత తక్కువగా ఉండే అవకాశం ఉంటుందని చెప్పారు. టపాస్ కిసాన్ యాప్‌తో రాజమార్గం ద్వారా పత్తిని అమ్ముకోవచ్చన్నారు. మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నామని, హుస్నాబాద్‌లో మొక్కజొన్న కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సంబంధించి ఏ ఇబ్బంది లేకుండా తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలు రైతులకు వినియోగంలోకి వస్తాయని, నర్మేటలో పామ్‌ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభానికి సిద్ధంగా ఉందని, ఇప్పటికే ట్రయల్ రన్ ప్రారంభమైందన్నారు. ఆయిల్‌ఫామ్, హార్టికల్చర్, సెరికల్చర్‌పై అవగాహన కలగాలని రైతులకు ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నామని వెల్లడించారు. లాభాలు ఉండే పంటలు వేయాలని, దానివల్ల అధిక దిగుబడి వచ్చి రైతులకు లాభాలు వస్తాయని చెప్పారు. త్వరలో గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసుకొని పంట పొలాలకు నీళ్లు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, మార్కెట్ కమిటి చైర్మెన్ కంది తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

పోలీసులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదీ

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

పోలీసులను వారి కుటుంబాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా అన్నారు బుధవారం జిల్లా పోలీసు, ఐఎంఏ, ఎన్‌యంజె క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని పిఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా పోలీసులకు, కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, విద్య,వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 13 రకాల వైద్య నిపుణులైన డాక్టర్లు పాల్గొని శిబిరానికి హాజరైన వారికి వైద్య పరీక్షలు నిర్వమించారు. డయాలసిస్ రోగుల సంఖ్య దినదినానికి పెరిగిపోతున్నందున రాష్ట్రంలో 160 కేంద్రాలు ఉన్నాయని, ప్రతి 30 కిలో మీటర్ల పరిధిలో డయాలసిస్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. త్వరలో 80 ట్రామా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. హైవేలపై ప్రమాదాలు చోటు చేసుకునే బ్లాక్ స్పాట్‌లను గుర్తించి గోల్డెన్ అవర్‌ను దృష్టిలో పెట్టుకుని ట్రామాకేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి జిల్లాలో డేకేర్ క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేసి కిమో థెరిపి అందిస్తున్నామన్నారు. జిల్లాలో మెడికల్ కళాశాల, 500 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, అండోల్‌లో నర్సింగ్ కళాశాల, సంగారెడ్డిలో పారా మెడికల్ కళాశాల, క్రిటికల్ కేర్ బ్లాక్, 5 కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, 3 కొత్త పిహెచ్‌సి భవనాలను ప్రారంభించామన్నారు. జిల్లాలో వట్‌పల్లిలో సిహెచ్‌సి, తెల్లాపూర్‌లో యుపిహెచ్‌సిలను, 3 వైద్య ఉప కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో టిజిఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, ఎస్‌పి పరితోష్ పంకజ్, వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజుగౌడ్, సెక్రటరీ ఆనంద్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ శ్రీహరి, జిల్లా పోలీసు అధికారులు, పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు త్వరగా అనుమతులు ఇవ్వాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 22, ప్రభాతవార్త: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించి, అవసరమైన అనుమతులు వేగంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కన్వీనర్‌గా జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జానాయక్ వ్యవహరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో పరిశ్రమల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీవర్గాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ. 24 లక్షల సబ్సిడీకి డిపిసి ఆమోదం తెలిపిందని తెలిపారు. ఈ వర్గాల యువత పరిశ్రమల స్థాపనలో ముందుకు వచ్చి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రా మెటీరియల్స్ సరఫరా, భూకమతాల మంజూరు, విద్యుత్ కనెక్షన్లు, ఇతర అనుమతులపై వచ్చిన దరఖాస్తులను సమీక్షి చి, పూర్తి అయిన ఫైళ్లను త్వరగా మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జానాయక్ మాట్లాడుతూ టీజీ ఐపాస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అను మతులు జారీ చేసే ప్రక్రియను పారదర్శకంగా అమలు చేస్తున్నాం అని తెలి పారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, హెచ్ఎండిఏ, డిటిసిపి, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, ఎక్సైజ్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దు

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

వెల్మకన్నెలోని ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కౌడిపల్లి, అక్టోబరు 22, ప్రభాతవార్త: రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన వడ్లను అకాల వర్షాలకు తడవకుండా తగు చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం కలెక్టర్ మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆయన ముందుగా అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పౌష్టికాహారం, గుడ్లు అందిస్తున్నారా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని కార్యకర్త అఖిలకు కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరుపట్టిక, రికార్డులను పరిశీలించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, బిల్లులు సకాలంలో చెల్లింపు జరుగుతున్నాయా అని ఎంపిడిఓ శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. బేస్‌మెంట్ లెవల్ వరకు నిర్మాణం చేసిన నాలుగు ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి నాణ్యత ప్రమాణాల విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత గ్రామంలోగల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడే ఉన్న రైతులతో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి వడ్లను అమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అందులో 100 కేంద్రాల్లో ధాన్యం రావడం మొదలైందన్నారు. కేంద్రాల దగ్గర ఆరబెడుతున్న ధాన్యానికి టోకెన్ అందిస్తున్నామని తెలిపారు. టోకెన్‌తోపాటు మిల్లులకు ట్యాగింగ్ ఇచ్చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ధాన్యం సరఫరాకు వాహనాలను సిద్దంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు బిల్లులు త్వరగా చెల్లించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని ఆయన తెలిపారు.జిల్లా వ్యాప్తంగా వారంలో మిల్లులకు ధాన్యం తరలింపు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వడ్లను రైతులు కేంద్రాల వద్ద ఎత్తు ప్రదేశాలలో ఆరబెట్టుకుంటే వర్షం వచ్చిన ధాన్యం తడిసిన తొందరగా ఆరబెట్టుకు అవకాశం ఉంటుందని, పల్లపు ప్రాంతాలలో వడ్లను ఎండబెట్టుకుంటే వర్షం వచ్చిన సందర్భంలో వడ్లు నీటి వరదలో కొట్టుకు పొతుందని రైతులు గమనించాని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు ఎంపిడిఓ శ్రీనివాస్, తహశీల్దార్ క్రిష్ణయ్య, తాజమాజీ సర్పంచ్, బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, కొనుగోలు కేంద్ర నిర్వహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దౌలాపూర్ ఇసుక తయారీ చోటును పరిశీలిస్తున్న జిపిఓ సాయికుమార్

'వార్త' ప్రభావం

పోలీసు కేసు నమోదు చేస్తాం : తహసీల్దార్

దౌలాపూర్ ఇసుక తయారీ కేంద్రాలను సందర్శించిన రెవెన్యూ అధికారి

హత్నూర అక్టోబరు 22 ప్రభాతవార్త : 'వార్త' దినపత్రికలో బుధవారం వచ్చిన "యథేచ్ఛగా కృత్రిమ ఇసుక తయారీ, రవాణా.. నిద్రావస్థలో అధికార యంత్రాంగం" కథనానికి హత్నూర మండల రెవెన్యూ అధికారులు స్పందించారు. హత్నూర తహసీల్దార్ ఫర్హిన్‌షేక్ ఆదేశాలమేరకు దౌల్తాబాద్ గ్రామపంచాయతీ అధికారి(జిపిఓ) సాయికుమార్ బుధవారం దౌలాపూర్ గ్రామంలో కృత్రిమ ఇసుక తయారు చేస్తున్న చోటును సందర్శించి అక్రమ అక్రమ తయారీకి సంబంధించిన వివరాలను సేకరించి తహసీల్దార్‌కు అందజేశారు. తహసీల్దార్ ఫర్హిన్ షేక్ మాట్లాడుతూ దౌలాపూర్ గ్రామం పరిధిలో కృత్రిమ ఇసుక తయారీ చేస్తున్నట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. దౌలాపూర్‌లో ఈ కృత్రిమ ఇసుక తయారు చేస్తున్న వారి పూర్తి వివరాలను సేకరిస్తున్నామని వీరిపై హత్నూర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. మండలంలో ఎక్కడ ఇసుక అక్రమ రవాణా జరిగినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దా ఫర్హిన్ షేక్ హెచ్చరించారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కొండపాక, అక్టోబరు 22, ప్రభాతవార్త : ఒక వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తిమ్మారెడ్డిపల్లిలో బుధవారం జరిగింది. కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన మార్వాడి దేవదానం(45) డిసిఎం డ్రైవర్. కొంత కాలంగా ఆయన పని చేయకపోవడంతో భార్య మమత కుటుంబ పోషణ కోసం పని చేయాలని మందలించడంతో మనస్థాపంచెంది పొలంలోని చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శ్రీనివాస్ వివరించారు.

ద్విచక్రవాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

చిన్నశంకరంపేట, అక్టోబరు 22, ప్రభాతవార్త: ద్విచక్రవాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధి సీతారంపూర్‌లో బుధవారం జరిగింది. ఎస్ఐ రంజిత్‌రెడ్డి కథనం ప్రకారం.. రుస్తుంపేట గ్రామానికి చెందిన యాదగిరి(37) ఇరిగేషన్‌శాఖలో విధులు నిర్వహిస్తూ ఉంటాడు. మంగళవారం కుమారుడు సాయిని శివ్వంపేట లోని వసతి గృహానికి పంపడానికి నర్సాపూర్ పట్టణంలో బస్సు ఎక్కించాడు. సీతారాంపూర్‌లో పని ఉందని, పని పూర్తయ్యాక ఇంటికి వస్తానని భార్య గంగమ్మతో చెప్పాడు. రాత్రయిన ఇంటికి రాకపోవడంతో ఫోన్‌చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చింది. సీతారాంపూర్ నుండి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో బైక్ అదుపుతప్పి పడటంతో యాదగిరికి తీవ్ర గాయాలై మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. భార్య గంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కారు, ఆటో ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు

కంగ్టి, అక్టోబరు 22 ప్రభాతవార్త :

కారు, ఆటో ఢీకొన్న సంఘటన కంగ్టి మండలం రాజారాం తండా క్రాసింగ్ వద్ద బుధవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రామతీర్థ్ గ్రామానికి చెందిన పండరి(25) ఆటోలో ప్యాసింజర్‌తో కంగ్టికి బయలుదేరాడు. మార్గమధ్యలో ఎదురుగా వస్తున్న టవేరా కారు అదుపు తప్పి ఆటోను ఢీకొంది. ఆటో డ్రైవర్ పండరి తలకు, కుడి కాలికి బలంగా దెబ్బ తగి లింది. దాంతో 108 అంబులెన్స్‌లో నారాయణ ఖేడ్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

సిర్గాపూర్, అక్టోబరు 22, ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు కడపల్ గ్రామాల్లో అర్ధరాత్రి పేకాట ఆడుతున్న 13 మంది జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. ఆయా గ్రామాల్లో జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకుని జూద గృహాలపై దాడి చేసి పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

సిరిపురంలో...

హత్నూర, అక్టోబరు 22 ప్రభాతవార్త: మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో పేకాట ఆడుతున్న 8 మంది పేకాట రాయుళ్లను హత్నూర పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. గ్రామ సమీపంలోని ఒక వ్యవసాయ క్షేత్రంలో పేకాట ఆడుతుండగా పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని వారినుంచి రూ.14 నగదు, రెండు బైకులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

చోరీ కేసులో మహిళ అరెస్ట్

కొండపాక, అక్టోబరు 22, ప్రభాతవార్త : ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి వస్తువులను దొంగిలించిన వ్యక్తిని పట్టుకొని అరెస్ట్ చేసిన కుకునూరుపల్లి పోలీసులను గజ్వేల్ ఎసిపి నర్సింహులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. కొడకండ్ల గ్రామానికి చెందిన జూపల్లి లక్ష్మి డబుల్ బెడ్ రూం ఇండ్లల్లోని ఇంటికి ఈ నెల 16న తాళం వేసి కూలి పనికి వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చేసరికి తాళం తీసి ఉంది. వెంటనే ఆమె లోపలికివ

రైతులకు గిట్టుబాటు ధర అందించడానికే కొనుగోలు కేంద్రాలు

-డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి

ధాన్యం కొనుగోలుకేంద్రం ప్రారంభిస్తున్న నాయకులు

కొండపాక, అక్టోబరు 22, ప్రభాతవార్త:

రైతులు పండించినధాన్యాన్ని దళారుల చేతిలోపెట్టి మోసపోవద్దని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం కుకునూరుపల్లి, కొండపాకమండలాల్లోని తిప్పారం, మేదినిపూర్, కొండపాక, దమ్మక్కపల్లి, సిర్సనగండ్ల, మర్పడ్గ, దుద్దెడ, వెలికట్ట గ్రామాల్లో ఐకెపి ఎపిఎం విజయనిర్మల ఆధ్వర్యంలో ఎఎంసి చైర్మన్ విరుపాక శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లుపండించిన రైతులనుప్రోత్సహిస్తూ, బోనస్‌గా రూ.5వందలు అందిస్తూ, చిరుధాన్యాలు పండించేలా చర్యలు చేపట్టిందన్నారు. రైతులు తమ పొలాల వద్ద తాలు, పొల్లు లేకుండా ధాన్యాన్ని అరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. హమాలీలు ధాన్యం తూకం వేసే సమయంలో రైతులను మోసం చేయకుండా నిర్వాహకులు జాగ్రతలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, ఎంపిడిఒలు రాంప్రసాద్, వెంకటేశ్వర్లు, ఆండాలమ్మ, రెడ్డమైన రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు, మంచాల కనకరాములు, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి ఆర్థికసాయం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 22, ప్రభాతవార్త : మూత్ర పిండాల సమస్యతో బాధపడుతున్న ఓ యువతికి తాండూరు యువకులు తమ వంతు ఆర్థిక సహాయం అందజేసి మనోధైర్యం కల్పించారు. బంట్వారం మండలం సల్బత్తూర్ గ్రామానికి చెందిన యువతి మహేశ్వరికి రెండు కిడ్నీలు పాడై వారానికి నాలుగుసార్లు డయాలిసిస్ చేయించుకుంటున్నారు. ఆమెకు కిడ్నీదానం చేసేందుకు తల్లి ముందుకు వచ్చింది. కిడ్నీ మార్పిడికి రూ.25 లక్షల వరకు ఖర్చు అవుతుందని హైదరాబాద్‌లోని వైద్యులు తేల్చేశారు. దాతల నుంచి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న మహేశ్వరికి అండగా తాండూరుకు చెందిన వీర్ సావర్కర్ దేవినవరాత్రి ఉత్సవ సమితి ప్రతినిధులు ముందుకు వచ్చారు. రూ.26 వేల ఆర్థిక సహాయం అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తాము చేసిన సహాయం చాలా చిన్నదే అయినా ఇంకా దాతలు ముందుకు వస్తే మహేశ్వరికి మెరుగైన జీవితం ఇవ్వవచ్చని యువకులు అన్నారు.

పురుగుల మందు తాగి యువకుడు మృతి

తలకొండపల్లి, అక్టోబరు 22 (ప్రభాతవార్త):

ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారంజరిగింది. స్థానిక ఎస్సై ఎ. శ్రీకాంత్ కథనం ప్రకారం... గర్విపల్లి గ్రామానికి చెందిన వసుప్పుల మల్లేష్ (27) తుక్కుగూడ లో ఒక హాస్పిటల్లో విధులు నిర్వహించేవాడు. గత కొన్ని రోజుల నుంచి కుటుంబ ఆర్థిక విషయంలో వాళ్ళ నాన్నతో తరచుగా గొడవపడేవాడు. దాంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల జీవితంపై విరక్తి చెంది ఈ నెల మధ్యాహ్నం రెండు గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయములో గుర్తుతెలియని పురుగుల మందు తాగినాడు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుల సలహా మేరకు ఉస్మానియా హాస్పిటల్ హైదరాబాద్‌లో అడ్మిట్ చేసినారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం నాలుగు గంటల సమయంలో చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కొడంగల్‌లోనే మెడికల్,సమీకృత గురుకులాలను నిర్మించాలి

-మోకాళ్ళపై నిల్చుని వినూత్న నిరసన

కొడంగల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

కొడంగల్ మండలంలోనే మెడికల్ కళాశాల,వెటర్నరీ కళాశాలతో పాటు సమీకృత గురుకులాలను నిర్మించాలని డిమాండ్ చేస్తు కెడిపి,జేఏసీ నాయకులు నినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మెకాళ్ళపై నిల్చుని తమ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కెడిపి,జేఏసీ కోకన్వీనర్‌లు గంటి సురేష్‌కుమార్,బుస్స చంద్రయ్య, ఎస్ఎం.గౌసన్, రమేష్‌బాబు, నవాజ్, రమేష్‌బాబు, ఎర్రన్ పల్లి శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ మండలంలోని అప్పాయిపల్లిలో మెడికల్ కళాశాల కోసం భూమి సేకరించడం జరిగిందన్నారు. అలాగే పాతకొడంగల్‌లో సమీకృత గురుకులపాఠశాలల నిమిత్తం పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఉన్నట్లుండి మెడికల్ భవన నిర్మాణాలతో పాటు సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణాలను నిలిపివేసి లగచర్ల ప్రాంతానికి తరలించడం విచారకరమన్నారు. మెడికల్ కళాశాలతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశించిన తమకు ఇక్కడి నుంచి తరలిస్తే నిరాశే మిగులుతుందన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి అప్పాయిపల్లిలో మెడికల్ కళాశాల, పాతకొడంగల్‌లో సమీకృత గురుకులాలను నిర్మించి ఈప్రాంత అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు.

మెడికల్ కళాశాల ఏర్పాటుపై సిఎం దృష్టికి తీసుకెళ్తా

-రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి

కొడంగల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లిలో మెడికల్ కళాశాల నిర్మాణంపై త్వరలోనే ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి ఆయన దృష్టికి తీసుకెళ్ళానని రాష్ట్ర పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మేన్ గురునాథ్‌రెడ్డి అన్నారు .బుధవారం హైద్రాబాద్‌లోని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే,హౌసింగ్ కార్పొరేషన్ చైర్మేన్ గురునాథ్‌రెడ్డిని కెడిపి,జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కొడంగల్‌లో మెడికల్ ,వెటర్నరీ ,నర్సింగ్,సమీకృత గురుకుల పాఠశాలలు,కళాశాలలు ఇక్కడే నిర్మించాలని,కొడంగల్ పట్టణంలో రోడ్డు ఇరువైపులా ఇల్లు కోల్పోతున్నవారికి న్యాయంచేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని గురనాథ్‌రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు కెడిపి,జేఏసీ నాయకులు లక్ష్మీనారాయణగుప్త,గంటి సురేష్‌కుమార్, ఎర్రన్‌పల్లి శ్రీనివాస్, పవన్ లాహోటీలు తెలిపారు. స్పందించిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మేన్ గురునాథ్‌రెడ్డి కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఇక్కడే నిర్మించేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా భీంరాజ్, సూర్యనాయక్ తదితరులున్నారు.

సిఎం అపాయింట్‌మెంట్ దొరక్క వెనుదిరిగిన పట్టణవాసులు...

సిఎం రేవంత్‌రెడ్డి అపాయింట్‌మెంట్ లభించకపోవడంతో కొడంగల్ పట్టణ వాసులు, వ్యాపారస్థులు నిరాశతో వెనుదిరిగారు. బుధవారం రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ సిఎం అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచసినట్లు వ్యాపారస్థులు తెలిపారు.సాయంత్రం వరకు సీఎం కార్యాలయం నుంచి ఎలాంటి పిలుపు రాకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

కేశంపేట, అక్టోబరు 22 (ప్రభాతవార్త):

కేశంపేట మండల కేంద్రంలో దీపావళి పండగ సందర్భంగా గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు బుధవారం గ్రామానికిచెందిన శివ సాయి క్లాత్ సెంటర్ యజమాని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోలే పోగు మురళి దుస్తులను పంపిణీచేశారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు తీమ్మగాల నరసమ్మ, తిమ్మగాళ్ల పారేశ, తిమ్మగల అంజమ్మ, తిమ్మగాల జంగమ్మ, తిమ్మగల పెంటమ్మ, మాల పద్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం

దుబ్బాక, అక్టోబరు 22, ప్రభాతవార్త:

-ప్రజాక్షేమానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంది

-రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

పేద ప్రజలకు చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

తెలంగాణ రాష్ట్రం అప్పులో ఉన్నప్పటికీ కూడా ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం అక్బర్ పేట భూంపల్లి మండలంలోని నగరం వద్ద ఉన్న రామలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని కొన్ని రోజుల క్రితం అధిక వర్షాలు కురవడంతో రోడ్డు డ్యామేజ్ అయ్యాయని వాటి పునర్నిర్మాణానికి, అలాగే పాఠ శాలల నిర్మాణం కోసం తక్షణనిధులు కేటాయించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి వెంకటస్వామిని కోరారు. అదేవిధంగా కెసిఆర్ ప్రభుత్వం ప్రారంభించిన పంటసాగు కోసం ప్రధాన కాలువలను తవ్వించారు. ఎలక్షన్ కారణంగా పెండింగ్‌లో ఉన్న కాలువలను పూర్తి చేయాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించాలని మంత్రి కోరారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యం అందుబాటులో ఉంచేలా అలాగే సకాలంలో రైతుల ఖాతాల్లో డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్ర మంత్రి సిద్దిపేట జిల్లా ఇన్చార్జి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబం సన్నబియ్యం వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. గత పదిసంవత్సరాల్లో రాని రేషన్ కార్డు కాంగ్రెస్ పాలనలో సిద్దిపేట జిల్లాలో కొత్తగా 26వేల రేషన్ కార్డులను అందించడం జరిగింది అని తెలిపారు. ప్రతి కుటుంబం 200 యూనిట్ల కరెంటును వినియోగించుతోపాటు గ్యాస్ సబ్సిడీ అందించడం జరుగుతుంది అని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం లక్షల కోట్లు అప్పు ఉండగా 5000 కోట్లు మిత్తి కట్టడం జరుగుతుంది తెలిపారు. వర్షాలకు నష్ట పోయిన రోడ్ల పునర్నిర్మాణం, అలాగే పాఠశాలల పునర్నిరాణం కోసం నిధులు కేటాయిస్తారని తెలిపారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ ద్వారా రాష్ట్రానికి నిధులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునే విధంగా కేంద్రంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. సిద్దిపేట జిల్లా అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి ఆర్డీవో సదానందం పిఎస్‌సిఎస్ చైర్మన్ కైలాసం మండల తాహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

సిఐటియు రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లు విడుదల

-సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

-సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం

వాల్‌పోస్టర్లు విడుదలచేస్తున్న ఎ.మల్లేశం. కడారి నాగరాజు తదితరులు

నర్సాపూర్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

మెదక్‌లో డిసెంబర్ నెల 7,8,9 తేదీలలో జరిగే సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మెదక్ జిల్లా కార్యదర్శి ఎ. మల్లేశం అన్నారు. బుధవారం నర్సాపూర్ మండల కేంద్రంలో సిఐటియు రాష్ట్ర 5వ మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేస్తూ కార్మికులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. కార్మికుల సమస్యలను చర్చించడానికి డిసెంబర్ 7,8,9 తేదీలలో మెదక్ పట్టణంలో జరిగే సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నామని పేర్కొంటూ ఈ మహాసభల్లో మొదటిరోజు 7న బహిరంగ సభ, 8,9 తేదీలలో రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కావున ఈ మహాసభల విజయవంతానికి కార్మికులు, కర్షకులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆమె ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, జిల్లా నాయకులు అసిఫ్, నాయకులు చెంద్రయ్య, నర్సింలు, లక్ష్మయ్య, అనిల్, శంకరయ్య, మల్లేశం, స్వాతంత్ర తదితరులు పాల్గొన్నారు.

రోళ్లపాడు శివారులో మంజీరానదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

-ఎక్కడైనా మిస్సింగ్ కేసులుంటే తమను సంప్రతించాలి

-జోగిపేట ఎస్ఐ పాండు

జోగిపేట, అక్టోబరు 22, ప్రభాతవార్త:

మంజీరానదిలో మండల పరిధిలోని రోళ్లపాడు గ్రామశివారులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం బుధవారం సాయంత్రం తరువాత లభ్యమైంది. ఇందుకు సంబంధించి జోగిపేట ఎస్ఐ పాండు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతిచెందిన వ్యక్తి వయస్సు 25 నుంచి 30 సంవత్సరాల వరకు ఉంటుందని, తెలుపురంగు షర్టు ధరించి ఉన్నాడని, దానికి బ్లూ కలర్ పాకెట్ ఉందని తెలిపారు. హిందువు వ్యక్తి అని, ఎక్కడైనా వ్యక్తి మిస్సింగ్ అయివుంటే జోగిపేట పోలీస్‌స్టేషన్ 872661836. ఎస్ఐ 872656753,సిఐ 872656723 నెంబర్లను సంప్రతించాలని కోరారు.

రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య

మర్పల్లి, అక్టోబరు 22, ప్రభాతవార్త:

రైలు కిందపడి ఓయువకుడు ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మర్పల్లి మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. మర్పల్లి గ్రామానికి చెందిన పొట్టి శ్రీకాంత్(28) అనే యువకుడు నగరంలోని ఓవ్యాపారదుకాణంలో పని చేస్తున్నాడు. దీపావళిపండుగకు రెండురోజులక్రితం స్వగ్రామమైన మర్పల్లికి వచ్చాడు. బుధవారం ఉదయం బీదర్ నుండి హైదరాబాద్ వెళుతున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

రైతులకు సౌకర్యాలు కల్పించాలి

-మెదక్ ఆర్డీవో రమాదేవి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీవో రమాదేవి

చిన్నశంకరంపేట, అక్టోబరు 22, ప్రభాతవార్త:

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు అన్నిసౌకర్యాలు కల్పించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. బుధవారం మండలపరిధి గవ్వలపల్లివద్ద ప్రారంభమైన కొనుగోలుకేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం తూకంలో మోసాలకు పాల్పడినవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, బార్దాన్, లారీల కొరతలేకుండా చూడాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షాసమావేశంలోపాల్గొన్నారు. భూభారతిపైవచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాలతి, మండల వ్యవసాయాధికారి లక్ష్మీప్రవీణ్, ఆర్ఐ రాజులు ఉన్నారు.

విద్యార్థులతో చర్చిలో ప్రార్థన చేయించిన పాస్టర్

-అడ్డుకున్న ఆర్ఎస్ఎస్ నాయకులు

ఇరువర్గాల వారితో మాట్లాడుతున్న ఎస్ఐ రాజు తదితరులు

వెల్దుర్తి, అక్టోబరు 22, ప్రభాతవార్త:

మండలంలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థినీవిద్యార్థులను చర్చి పాస్టర్ అయిన యేసు ఆదివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని చర్చిలో ప్రార్థన చేయించాడని ఆర్ఎస్ఎస్ నాయకులు తెలుసుకున్నారు. ఈ విషయమై స్థానిక ఎస్ఐ రాజుకు ఆర్ఎస్ఎస్ నాయకులు పలువురు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా బుధవారం ఇరువర్గాలను అనగా ఆర్ఎస్ఎస్‌నాయకులు, చర్చి పాస్టర్‌కుచెందిన వ్యక్తులనుపిలిపించి అందరిసమక్షంలో మాట్లాడడం జరిగింది. కాగా చర్చిపాస్టర్ యేసు అందరి సమక్షంలో తానుచేసిన చర్య తప్పు అని ఒప్పుకోవడం జరిగింది. ఇకమీదట ఇలాంటి చర్యలకు పాల్పడనని చెప్పడంతో దీనికి ఆర్ఎస్ఎస్ నాయకులు రాజీపడడంతో సమస్య సదుమణిగింది.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మర్పల్లి, అక్టోబరు 22, ప్రభాతవార్త:

మర్పల్లి గ్రామానికి చెందిన పొట్టి శ్రీకాంత్ మరణించడంతో ఇట్టి విషయం తెలుసుకున్న మండల మాజీ జడ్పీటీసీ మధుకర్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. వారివెంట నాయకులు రమేష్‌మిత్ర, రాజు, దేవదాస్, నవీన, సుధాకర్, నాగేష్, శేఖర్, కుమార్, రవి, సీను, తదితరులు పాల్గొన్నారు.

కడ్పల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం

-ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

కడ్పల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

సిర్గాపూర్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో ఏర్పాటు చేసిన 2వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు కేంద్రా లలో ఇష్టారీతిగా తరుగుపేరుమీద ఏకంగా 6కిలోల నుంచి 7కిలోల తరుగుతీసి రైతులను దోచుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ హయాంలో తరుగు కింద కేవలం రెండున్నర కిలోల కన్నా అధికంగా తరుగు తీయడంలేదన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. వరికి మద్దతు ధర 2388 రూపాయలను అందిస్తూ రైతులు కళ్లలో ఆనందం చూస్తున్నామన్నారు. సన్నవడ్లు పండిస్తున్న రైతులకు అదనంగా 500 రూపాయల బోనస్ కాంగ్రెస్‌ప్రభుత్వం అందిస్తోందని గుర్తుచేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మేడ్చల్ మెడినోవాలో ఉచిత స్ట్రోక్ క్లినిక్

మేడ్చల్, అక్టోబరు 22. ప్రభాతవార్త:

ప్రపంచ స్ట్రోక్‌డే సందర్భంగా మేడ్చల్‌లోని మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నేటి నుంచి ఈ నెల 29 వరకు ఉదయం 10 నుండి సాయంత్రం 5గంటలవరకు వారు ఉచిత స్ట్రోక్ క్లినిక్‌ను నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి న్యూరాలజిస్టు కన్సల్టెంట్ డాక్టర్ ఎ.ఆదర్స్ తెలిపారు. ఈ సందర్భంగా నిపుణులైన న్యూరాలజిస్టులు ఉచిత కన్సల్టేషన్ అందించడమే కాకుండా, కరోటిడ్ డాప్లర్, 2డిఎకో, ఎల్ఎఫ్‌పీ పరీక్షలను తగ్గింపు ధరల్లో అందిస్తున్నామన్నారు. స్ట్రోక్ ఎవరికైనా, ఏ వయసులోనైనా రావచ్చని, లక్షణాలు కనబడగానే ప్రతి నిమిషం విలువైనదని, మొదటి మూడు గంటల్లో చికిత్స అందిస్తే మెదడు కాపాడవచ్చని అన్నారు. స్ట్రోక్ ప్రధాన కారణాలు రక్తపోటు, మధుమేహం, పొగతాగడం, మద్యం, ఊబకాయం వంటివని పేర్కొన్నారు. వారంరోజులు జరుగుతున్న ఉచిత క్లినిక్, అవగాహన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని హాస్పిటల్ యాజమాన్యం కోరింది.

పరిశ్రమల ప్రోత్సాహకంపై నేడు అవగాహన

మేడ్చల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో నేడు జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమల ప్రోత్సాహక కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేడు ఉదయం 11 గంటల నుండి నిర్వహించే ఈ కార్యక్రమంలో స్వయం ఉపాధి అవకాశాలు, సేవా మరింత తయారీ యూనిట్ల స్థాపనకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, మార్గ దర్శకాల గురించి వివరిస్తారని తెలిపారు. అసక్తి గల వ్యక్తులు, కొత్తగా పరిశ్రమలు స్థాపించాలనుకునే అభ్యర్థులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

జిల్లేడు చౌదరిగూడెం, అక్టోబరు 22, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి అన్నారు. బుధవారం జిల్లేడు చౌదరిగుడా మండల ఎంపిడిఒ కార్యాలయం ముందు ధర్నాచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు 3నెలలుగా వేతనాలు రావడం లేదని అన్నారు. కార్మికులకు కనీసవేతనాలు లేవు. పీఎఫ్, ఇఎస్ఐ ఇన్సురెన్స్ లేదని ఆయన అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి కనీస సౌకర్యాలు బూట్లు, బ్లౌజులు, సబ్బులు, నూనెలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. వెంటనే పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అని ఆయన హెచ్చరించారు. అనంతరం ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కారొబార్లు గోపాల్, రమేష్, రవి, పాపయ్య, కీష్టయ్య, మల్లేష్, చేన్నయ్య, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విదేశీ కలుపు ప్రకృతికి ప్రమాదకరం

-తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్

పెద్దేముల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

విదేశీ కలుపు ప్రకృతికి ప్రమాదకరమని మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. బుధవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏకోఫాన్ సంస్థ అధ్వర్యంలో లెక్చరర్లు, విద్యార్థులతో కలిసి నిర్వహించిన శ్రమదానంలో ఆమన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ విదేశీ కలుపును తరిమివేసి, వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని అన్నారు. విదేశీ కలుపు ప్రకృతికి ప్రమాదకరమని, జీవ వైవిధ్యాన్ని కాపాడాలని అన్నారు. ప్రతి పని ప్రభుత్వమే చేయాలనే ఆలోచన లేకుండా, సమాజ అభివృద్ధి కోసం యువత నడుంబిగించాలని అన్నారు. ప్రభుత్వానికి మద్దతిస్తు తమవంతు సహకారం అందించాలని అన్నారు. సమాజ అభివృద్ధికి స్వచ్ఛందంగా యువకులు ముందుకు వచ్చి శ్రమదానంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహులు, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలకు తప్పక హాజరు కావాలి

-మండల విద్యాధికారి నర్సింగ్‌రావు

పెద్దేముల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

విద్యార్థులు సమ్మెటివ్ అసెస్మెంట్ పరీక్షలకు తప్పక హాజరు కావాలని మండల విద్యాధికారి నర్సింగ్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నర్సింగ్‌రావు మాట్లాడుతూ సమ్మెటివ్ అసెస్మెంట్ పరీక్షలు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు ఈనెల 24వ తేది నుంచి ప్రారంభమవుతాయని అన్నారు. అదే విధంగా ఒకటో తరగతి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు ఈ నెల 27వ తేది నుంచి 31వ తేది వరకు ఉంటాయని అన్నారు. విద్యార్థులు సమ్మెటివ్ అసెస్మెంట్ పరీక్షలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

రైతులకు సబ్సిడీపై శనగ విత్తనాల పంపిణీ

కొడంగల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

జాతీయ ఆహారభద్రతా మిషన్, పప్పు దినుసులు (ఎన్ఎఫ్ఎస్ఎం, పల్సెస్) పథకం కింద రుద్రారం క్లస్టర్, కొడంగల్ మండలానికి మొత్తం 5.5 క్వింటాళ్ళ శనగ విత్తనాలు కేటాయించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి(ఏఒ) జి.తులసీ, వ్యవసాయ విస్తరణ అధికారి పి.శ్రీపతిరెడ్డి తెలిపారు.ఒక్కో బస్తా బరువు 25కిలోలుగా ఉండి,దాని మొత్తం ధర రూ.2500 ఇందులో 50శాతం సబ్సీడీ కింద రైతు వాటా రూ.1250మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. మొ

తొగుట పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

తొగుట పిహెచ్‌సిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

సిద్ధిపేట రూరల్(తొగుట), అక్టోబరు 22, ప్రభాతవార్త: తొగుట మండల కేంద్రంలోని ప్రాథమికనఆరోగ్య కేంద్రాన్ని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. హాజరు, ఓపి రిజస్టర్లను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్‌తో పాటు సిబ్బంది అందరూ సమయానికి వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు ల్యాబ్‌లో పరికరాలు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆయుష్ కేంద్రంలో యునాని వైద్య సేవలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కలెక్టర్ ఆయుష్ కేంద్రంలో వైద్య సేవలను పొందారు.

కొమురవెల్లి పోలీసు స్టేషన్‌లో ఓపెన్ హౌస్

ఓపెన్ హౌస్ నిర్వహిస్తున్న పోలీసులు

కొమురవెల్లి, అక్టోబరు 22, ప్రభాతవార్త : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ప్లాగ్ డేలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసు స్టేషన్ ఫంక్షన్ చట్టాలు అమలుపరుస్తున్న తీరు, కేసుల నమోదు, నేరస్తులను పట్టుకోవడం, ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు తీసుకుంటున్న చర్యలు, మహిళల, పిల్లల రక్షణకుఉన్న చట్టాలు, ట్రాఫిక్ నిబంధనలు వివరించారు. అలాగే సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయిలాంటి మత్తుపదార్థాలపై అవగాహన కల్పించడంతోపాటు డయల్ 100 ప్రాముఖ్యత, సీసీ కెమెరాల పని తీరును వివరించారు. పోలీసులు ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీ, సీఈఆర్ ద్వారా ఫోన్‌ల రికవరీ, కమ్యూనికేషన్,విహెచ్‌ఎఫ్ సెట్ తదితర అంశాలపై విద్యార్థులకు ఎస్ఐ రాజుగౌడ్ వివరించారు. కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

కోహెడ పోలీసు స్టేషన్‌లో...

కోహెడ పోలీసు స్టేషన్‌లో ఓపెన్ హౌస్ నిర్వహిస్తున్న ఎస్ఐ అభిలాష్

కోహెడ, అక్టోబరు 22,ప్రభాతవార్త : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ప్లాగ్‌డేలో భాగంగా బుధవారం కోహెడ పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ అభిలాష్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసుస్టేషన్ ఫంక్షన్, చట్టాలు అమలుపరుస్తున్న తీరు, కేసుల నమోదు, నేరస్తులను పట్టుకోవడం. మహిళల,పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సీసీ కెమెరాల ఫంక్షన్, డయల్ 100 ప్రాముఖ్యత, బ్లూకోర్స్, పెట్రోకార్, పోలీసుల ముఖ్య విధులు తదితర అంశాలతో పాటు పోలీసు ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీ, సీఈఆర్ ద్వారా ఫోన్స్ రికవరిపై వివరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

మర్కుక్ పోలీస్‌స్టేషన్‌లో...

విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ దామోదర్

మర్కుక్, అక్టోబరు 22 (ప్రభాతవార్త): పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మర్కుక్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ దామోదర్ ఆధ్వర్యంలో ఓపెన్‌హౌస్ నిర్వహించారు. మండల కేంద్రంలోని కెజిబివి విద్యార్థినిలు ఓపెన్ హౌస్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ దామోదర్ పోలీస్ వ్యవస్థ, బాధ్యతలు, చట్టాలు అమలుపరుస్తున్న తీరు, కేసుల నమోదు, నేరస్తులను పట్టుకోవడం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కెజిబివి ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో...

గజ్వేల్ టౌన్, అక్టోబరు 22 (ప్రభాతవార్త):
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ప్లాగ్ డే కార్యక్రమంలో భాగంగా బుధవారం గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ సిఐ రవికుమార్, ట్రాఫిక్ సిఐ మురళిలు పోలీస్‌స్టేషన్ ఫంక్షన్ చట్టాలు అమలుపరుస్తున్న తీరు, కేసుల నమోదు, ప్రజల రక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి, ట్రాఫిక్, డ్రగ్స్, సైబర్ నేరాలు, చట్టాలు, డయల్ 100, బ్లూ కోర్స్, పెట్రో కార్, పోలీసుల ముఖ్య విధుల గురించి అవగాహన కల్పించారు.

గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ

పేదల సంక్షేమమే సిఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం

-ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి

మాట్లాడుతున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

గజ్వేల్, అక్టోబరు 22 (ప్రభాతవార్త):
పేదల సంక్షేమం కోసం సిఎం రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్‌లోని ఐఓసి కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొని మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో 9వేల ఇందిరమ్మ ఇళ్లు బేస్మెంట్ వరకు నిర్మాణం జరిగాయని, ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే వారు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునేవారు 600 స్క్వేర్ ఫీట్స్‌కు మించి కట్టరాదని, అంతకన్నా ఎక్కువ కడితే కంప్యూటర్‌లో తీసుకోదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకోవాలని, లేకుంటే ఇళ్లు నిర్మాణం చేపడితే బిల్లులు రావన్నారు. ఏ జిల్లాలో లేనివిధంగా సిద్దిపేట జిల్లాలోనే 26 వేల రేషన్‌కార్డులు మంజూరు చేశామని, గతంలో ఎవరికైతే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం వర్తించని వారు మరోసారి అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం మరోసారి దరఖాస్తు చేసుకోవాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గానికి రెండవ విడతగా డిసెంబరులో 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రేవంత్‌రెడ్డి పేదలకు సన్న బియ్యం అందజేయడానికి రూ.12వేల కోట్ల ఖర్చుతో పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో చేస్తున్నారని, విద్య, వైద్యరంగంపై సైతం దృష్టి పెట్టిన ఘనత రేవంత్‌రెడ్డిది అన్నారు.నేను మంత్రి అయిన తర్వాత ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ఎల్ఓసిలు అందజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లో సుమారు 50వేల ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీచేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా చేస్తున్నారని, అభివృద్ధియే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి, ఏఎంసి చైర్మన్లు శ్రీనివాస్‌రెడ్డి, విజయ మోహన్, ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్లు శ్రావణ్‌కుమార్, చంద్రారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సిద్దిపేట రూరల్(తొగుట), అక్టోబరు 22,ప్రభాతవార్త : తొగుట మండల పరిధిలోని లింగంపేట, రాంపూర్ గ్రామాలలో బుధవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ హరికృష్ణరెడ్డి ఆదేశాల మేరకు వైస్ చైర్మన్ కురుమ యాదగిరి, డైరెక్టర్ ఎన్నం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకొని మద్దతు ధరను పొందాలన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రద్దు చేయాలి

-టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజయ్య

ఉపాధ్యాయులకు టిపిటిఎఫ్ సభ్యత్వం అందజేస్తున్న రాజయ్య

గజ్వేల్, అక్టోబరు 22 (ప్రభాతవార్త): సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయడంతోపాటు వారికి రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దామెర రాజయ్య కోరారు. బుధవారం గజ్వేల్ మండల పరిధిలోని పలు ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులకు టిపిటిఎఫ్ సభ్యత్వాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పాపగారి పాపిరెడ్డి, జోన్ కన్వీనర్ శ్రీనివాస్‌యాదవ్, మండల అధ్యక్షుడు తాళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి గోక విద్యాసాగర్, దుర్గం సురేష్, దమ్మని మల్లయ్య పాల్గొన్నారు.

గిరి ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గిరిప్రదక్షణ

గజ్వేల్, అక్టోబరు 22 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం దిలాల్‌పూర్‌లో వెలసిన స్వయంభు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం స్వాతి నక్షత్రం పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు గిరి ప్రదక్షణను నిర్వహించారు. కార్తీకమాసం మొదటిరోజు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ శ్రీలక్ష్మీనరసింహస్వామి గిరిప్రదక్షణ 41వ నెల భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగిందని, ప్రతినెల భక్తులు భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షణ చేస్తున్నారని, గిరి ప్రదక్షణ వల్ల సిరిసంపదలు అష్టైశ్వర్యాలు చేకూరుతాయని, అనారోగ్య సమస్యలు దరిచేరవని, స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమని, ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు నర్సింలుశర్మ, నరేష్‌శర్మ, బన్నీశర్మ, నాయకులు సంతోష్‌రెడ్డి, రాజేశంగుప్తా, బాలేషం గుప్తా, భద్రయ్య, ముత్యంరెడ్డి, రాజురెడ్డి, నరసింహారెడ్డి, కొండల్‌రెడ్డి, సోమేశ్వర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, లచ్చిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, బాలగౌడ్ పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన కారు

ముందే హెచ్చరించిన 'వార్త' పెడచెవిన పెట్టిన అధికారులు.. ప్రజలకు ప్రాణసంకటం

చిన్నశంకరంపేట, అక్టోబరు 22,ప్రభాతవార్త: అధికారుల నిర్లక్ష్యం మూలంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ, ప్రయాణం ఒక గండంగా గడుపుతూ వాహనదారులు ప్రయాణిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా వాహనదారులు తృటిలో పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెలితే.. సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం రామ్‌రెడ్డి పేట గ్రామానికి చెందిన సాయిబాబ కుటుంబసభ్యులతో కలిసి కూతురిని వర్గల్‌లోని వసతి గృహంలో దింపడానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో మండల పరిధి కొర్విపల్లి వద్ద మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై ఉన్న భారీ గుంతను తప్పించే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టడంతో కుటుంబసభ్యులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని వివరాలను సేకరిస్తున్నారు. గుంతను పూడ్చాలని గత నెల సెప్టెంబర్ 9వ తేదిన వార్తలో రోడ్లకు గుంత ప్రయాణికులకు చింత అనే శిర్షికన ప్రచురితం చేసి అధికారులను అప్రమత్తం చేసినా వారు నిర్లక్ష్యం చేయడంతో వాహదారులకు ప్రాణ సంకటంగా మారింది. మెదక్ నుండి భాగ్యనగరానికి వెళ్లడానికి ప్రధాన రహదారి ఇదే కావడంతో నిత్యం చాలా వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. అధికారులు ఇప్పటికైన నిద్రమత్తు వీడి రహదారిపై ఉన్న గుంతలను పూడ్చాలని కోరుతున్నారు.

గంజాయి మొక్కను పెంచిన వ్యక్తి అరెస్టు

పూల కుండీలో పెంచిన గంజాయి మొక్క

గుమ్మడిదల అక్టోబరు 22 ప్రభాతవార్త: గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామానికి చెందిన పితాని కృష్ణ ఇంటి వద్ద గంజాయి మొక్కను పెంచుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు జిన్నారం సీఐ నయిముద్దిన్, గుమ్మడిదల ఎస్సై లక్ష్మీకాంత్‌రెడ్డి సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. గంజాయి మొక్కను స్వాధీనం చేసుకుని, నిందితుడు పితాని కృష్ణ(30)పై మాదకద్రవ్యాల నిషేధ చట్టంకింద కేసు నమోదు చేసి పోలీసులు అరెస్ట్ చేశారు. నిషేదిత మాదక ద్రవ్యాల విక్రయం లేదా వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ నయీ ముద్దీన్ హెచ్చరించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

గజ్వేల్, అక్టోబరు 22 (ప్రభాతవార్త): గజ్వేల్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి బీచ్ వాలీబాల్ మరియు సెపక్ తక్రా పోటీలు విజయవంతంగా ముగియగా బుధవారం సెలక్షన్స్ నిర్వహించారు. ఈ పోటీల్లో అండర్-14, అండర్-17 విభాగాలలో గెలుపొందిన విజేతలకు గజ్వేల్ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.కృష్ణ, ఎస్‌జిఎఫ్ సిద్దిపేట జిల్లా సెక్రటరీ ఏ.సౌందర్యలు బహుమతులను ప్రధానం చేశారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు త్వరలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల పిడి ఎన్.విజయ రేఖ, పీడీలు రాజిరెడ్డి, గోవర్ధనరెడ్డి, దేవరాజ్, ప్రభు, పీఈటిలు విజయ్, భాను, సీనియర్ క్రీడాకారులు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, వివిధ జిల్లాల పిడి, పిఈటి, కోచ్‌లు పాల్గొన్నారు.

నాచగిరిలో వైభవంగా గిరి ప్రదక్షిణం

నాచగిరిలో గిరి ప్రదక్షిణను ప్రారంభిస్తున్న మాధవానంద సరస్వతి స్వామి

వర్గల్, అక్టోబరు 22 (ప్రభాతవార్త):
శ్రీ లక్ష్మీనృసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం అత్యంత శ్రేష్టమైనది కాగా, ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని నాచగిరి శ్రీలక్ష్మీనృసింహ క్షేత్రంలో వైభవంగా గిరి ప్రదక్షిణం జరిగింది. మొదట క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ గురు మధనానంద పీఠాధిపతి మాధవానంద సరస్వతి ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్‌గుప్త, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయరామారావు నేతృత్వంలో పాలక మండలి సభ్యులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లుచేశారు. తెల్లవారుజామున జరిగిన గిరి ప్రదక్షిణలో శ్రీనారసింహ నామస్మరణతో నాచగిరి, శ్వేతగిరి కొండరు మార్మోగగా, పాల్గొన్న వేలాది మంది భక్తులు భజనలు, ఆధ్యాత్మిక సంబరాల మధ్య తన్మయత్వం పొందారు. అనంతరం పీఠాధిపతి మాధవానంద సరస్వతి భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం చేస్తూ ఆశీస్సులు అందజేశారు. స్వామివారి చల్లని మాపుతో అంతా మంచే జరుగుతుందని, ముఖ్యంగా భక్తుల కొంగుబంగారమైన, ఆరాధ్య దైవమైన శ్రీ నాచగిరీశుడి అనుగ్రహంతో విశేషమైన శక్తి ఉద్భవిస్తుందని, సిరి సంపదలతో తులతూగుతారని ఆకాంక్షించారు. ముఖ్యంగా స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం అత్యంత ప్రతిష్టాత్మకమైనది కాగా, గిరి ప్రదక్షణలో పాల్గొన్న భక్తులపై శ్రీ స్వామివారి సంపూర్ణ ఆశీస్సులు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అవసరమని, తద్వారా మానవుడికి ముక్తి మార్గం లభిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేలాదిగా తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేశానికే ఆదర్శం సిద్దిపేట

పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిద్దిపేట దేశానికే ఆదర్శంగా నిలిచిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని 7వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హబీబ్‌తో పాటు వంద మంది ఆ పార్టీకి రాం రాం పలికి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పింఛన్ రూ.4 వేలు ఇస్తామని హామీ ఇచ్చి నేటివరకు అమలు చేసిన పాపాన పోలేదన్నారు. అదే కెసిఆర్ అధికారంలోకి రాగానే రూ.200 ఉన్న పింఛన్ రూ.2 వేలకు పెంచి మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మీ కింద రూ.2500, తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేస్తున్న ఘనత కాంగ్రెస్ సర్కార్‌కే దక్కుతుందన్నారు. తిరిగి కెసిఆర్, బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని సిద్దిపేటను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. 7వ వార్డు కౌన్సిలర్ ఇల్లు కట్టుకుంటే డబ్బులు గుంజుతూ పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. వార్డు కౌన్సిలర్ పద్ధతి మార్చుకోవాలని లేదంటే ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి మాట్లాడారు.కార్యక్రమంలో కౌన్సిలర్ యోగి, నాయకులు గుండు భూపేష్, మరిపల్లి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొమురం భీమ్‌కు ఘన నివాళులు

కొమురం భీమ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

గజ్వేల్ టౌన్, అక్టోబరు 22 (ప్రభాతవార్త): జంగల్ జమీన్ నినాదంతో గిరిజనుల హక్కులకై పోరాటంచేసి ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిన ఆదివాసుల ఆరాధ్య దైవం, నిజాం గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన గోండు వీరుడు కొమురం భీమ్ అని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరిలు అన్నారు. బుధవారం కొమురం భీమ్ జయంతి సందర్భంగా గజ్వేల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో ఈ ఆదివాసి బిడ్డ పోరాట గాథ ఓ మైలురాయి అన్నారు. కొమురం భీమ్ వీరమరణం ఎందరో వీరులకు స్ఫూర్తి దాయకమన్నారు. కార్యక్రమంలో గంగి రాజు, భగత్, జావిద్, మల్లయ్య పాల్గొన్నారు.

టిఆర్‌పి పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

గజ్వేల్ టౌన్, అక్టోబరు 22 (ప్రభాతవార్త): గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బుధవారం ప్రజ్ఞాపూర్ నర్సింగరావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని టిఆర్‌పి పార్టీ కార్యాలయంలో టిఆర్‌పి అధినేత తీన్మార్ మల్లన్న సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బిసిలు అందరూ ఏకమై పార్టీలో చేరుతున్నందుకు అభినందనలు తెలిపారు. గజ్వేల్ ప్రాంతంలో టిఆర్‌పి పార్టీ బలోపేతం కోసం నర్సింగరావు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగేష్ ముదిరాజ్, ఇమాంపూర్ యాదగిరిగౌడ్‌లు పాల్గొనగా టిఆర్‌పిలో చేరిన వారిలో సిలివేరి ఇంద్రగౌడ్, మర్కుక్ నాగేంద్రబాబు, శివ, ఆరేపల్లి కనకయ్య, కాశమైన నర్సింలు, లింగారెడ్డిపల్లి రాజు, బూర్గుపల్లి సందీప్‌రెడ్డి, కుకునూర్‌పల్లి సంపత్, గజ్వేల్ హజీపాషా, చేబర్తి శ్రీనివాస్, ప్రజ్ఞాపూర్ సయ్యద్ బాబా తదితరులు ఉన్నారు.

టిఆర్‌పి పార్టీలో చేరిన నాయకులు

కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేయండి

-తహసీల్దార్‌కు కెవిపిఎస్ సహాయకార్యదర్శి గణపతి వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న గణపతి

నాగల్‌గిద్ద, అక్టోబరు 22, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కెవిపిఎస్ సహాయ కార్యదర్శి గణపతి తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డికి బుధవారం వినతిపత్రం అందచేశారు. గణపతి మాట్లాడుతూ నాగల్‌గిద్దలో సోయాబీన్ కొనుగోలుకేంద్రాన్ని ఏర్పాటుచేయడంతోపాటు పత్తిపంటకు మద్దతుధర పెంచాలని డిమాండ్ చేశారు.

జహీరాబాద్‌లో ఓపెన్ హౌస్

జహీరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం జహీరాబాద్ పట్టణంలో ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలోని వల్లవి స్కూల్, భవన్స్ స్కూల్, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల విద్యార్థులతో (200 మంది వరకు విద్యార్థులు) ఓపెన్ హౌజ్‌ను జిల్లా ఎస్పి పరితోష్‌పంకజ్, టౌన్ సిఐ శివలింగం సూచనలమేరకు నిర్వహించి పోలీసుఠాణా విధినిర్వహణపై అవగాహన కల్పించారు. పోలీసు ఠాణాలో రికార్డుల నిర్వాహణపై, ఆయుధాలపై, కమాండ్ కంట్రోల్, ఆమ్మే షేన్ తదితరాలపై విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ నెల 27వ తారీఖువరకు పోలీసు అమరవీరుల సంస్మరణవారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వినయ్‌కుమార్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

మానవహక్కుల పరిరక్షణకు అందరి బాధ్యత

-డాక్టర్ డిగ్గే బాబు

నారాయణఖేడ్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

మానవహక్కుల పరిరక్షణకు అందరూ కృషిచేయాలని తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డాక్టర్ డిగ్గే బాబు అన్నారు. బుధవారం నారాయణఖేడ్‌కు వచ్చిన సందర్భంగా ఆయనను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి తన హక్కులను మాత్రమే కాకుండా ఇతరుల హక్కులను కూడా గౌరవించాలి, సమాజంలో మానవహక్కుల పరిరక్షణకు అందరూ చొరవచూపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి.ఓంప్రకాష్, ఖైసర్, నవీన్, జి.సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్థిరమైన ఉపాధికల్పన గ్రామోద్యోగ వికాస్ యోజన లక్ష్యం

-ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం పక్కన గ్రామోద్యోగ్ వికాస్ యోజన(2025) స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను బుధవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథక ముఖ్య ఉద్దేశం యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడానికి రూపొందించడం జరిగిందన్నారు. ఈపథకం ద్వారా ఖాది, విలేజ్ ఇండస్ట్రీ కమిషన్ మెరుగైన సాధనాలు యంత్రాలు మద్దతు సేవలు ఆదాయాన్ని ఉత్పత్తిని పెంచడం కోసం శిక్షణను అందిస్తుందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు గ్రామాలలోని యువకులు ఇంతమంచి సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రాములు ఎడి, నగేష్ సెంటర్ ఇంచార్జి, తాహెర్ అలీ మండలకాంగ్రెస్ అధ్యక్షులు, అశోక్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ధాన్యంకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ మాలతి

చిన్నశంకరంపేట, అక్టోబరు 22, ప్రభాతవార్త:

రైతులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సద్వినియోగంచేసుకోవాలని తహసీల్దార్ మాలతి తెలిపారు. బుధవారం మండల పరిధి గవ్వలపల్లివద్ద వరి కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సహకారసంఘం చైర్మన్, ఆర్ఐ రాజు, బాలకిష్ణ పాల్గొన్నారు.

పరిశ్రమలు నిబంధనలు పాటించాలి

-ఆర్డీవో రమాదేవి

పరిశ్రమ పరిసరాలు పరిశీలిస్తున్న ఆర్డీవో, అధికారులు

చిన్నశంకరంపేట, అక్టోబరు 22, ప్రభాతవార్త:

పరిశ్రమలు నిబంధనలు పాటించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. బుధవారం మండల పరిధి చందంపేటలోని ఎమ్ఎస్ఎన్ ఫార్మా పరిశ్రమ పరిసరాలను బుధవారం ఆర్డీవో రమాదేవి, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కుమార్‌పాఠక్‌తో కలిసి పరిశీలించారు. పరిశ్రమలు పర్యావరణాన్ని కాలుష్యం చేయకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. పరిశ్రమ పరిసరాల్లో చెట్లను నాటాలని, ఆర్డీవో సూచించారు. ఆమె వెంట తహసీల్దార్ మాలతి, కాలుష్య నియంత్రణ మండలి అధికారి రవిందర్, ఆర్ఐ రాజులు తదితరులున్నారు.

అందోల్‌లో మంత్రి రాజనర్సింహ పర్యటన

-ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రాష్ట్రమంత్రి దామోదర రాజనర్సింహ

నారాయణఖేడ్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

ఈ పర్యటనలో అందోల్ మార్కెట్ యార్డ్‌లో సంగారెడ్డి జిల్లా పౌర సరఫరాల సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు. రైతులు పండించిన ప్రతి వరి గింజను కొనుగోలు చేస్తామన్నారు. దళారులను నద్దన్నారు. జిల్లాలో 216 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన ధర కు కొనుగోలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నాలను ప్రొత్సహించి క్వింటాలకు 500 రూపాయల బోనస్‌ను అందిస్తున్నామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటలలో రైతుల ఖాతాలో డబ్బులు జమచేస్తున్నామన్నారు. వరి ధాన్యాన్ని ;పిఏసిఎస్, ఐకెపీ, డీసీఎంఎస్ లతో పాటు రైతులు రైతు ఉత్పత్తిదారులసంస్థ (ఎఫ్‌పీఓ) కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు ముందుకు వస్తే వారికీ అవకాశం కల్పించి కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు. అందోల్ నియోజక వర్గంలో ప్రతి గ్రామంలో చెరువు, కుంటలు ఉన్నాయన్నారు. 2005, 06 లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి సహకారంతో సింగూర్ కాల్వ ఇవ్వడం వల్ల 40 వేల ఎకరాలు సాగులోకి

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

వచ్చిందన్నారు. నియోజకవర్గంలో వరి, పత్తిపంట లకు ప్రసిద్ధిగా ఉందన్నారు.

సాగునీరు, నీటి వ్యవస్థకు పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, ఆర్‌డీఓ పాండు, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్‌మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్‌రెడ్డి, సీనియర్‌నాయకులు సురేందర్‌గౌడ్, చిట్టుబాబు, కళాలి రమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కాల్వ పనులు పూర్తిచేయాలి

-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్న దృశ్యం

దుబ్బాక, అక్టోబరు 22, ప్రభాతవార్త:

దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కెనాల్ పనుల్ని యాసంగిపంటలు వేసేలోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం దుబ్బాకలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ, లచ్చపేట, మల్లాయిపల్లి, ఆకారం, రఘోతంపల్లి, రామక్కపేట, అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేట గ్రామాల్లో పిఏసిఎస్, దుంపలపల్లి, చెల్లాపూర్, చేర్వాపూర్ వార్డుల్లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క గిడ్డంగిని కట్టిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. కరెంటు కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ పాలనలో కరెంటు సమస్యలు ఎక్కువైనాయని విమర్శించారు. గతేడాది కంటే ప్రస్తుత సంవత్సరం 40 శాతం అధికంగా పంట దిగుబడి వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, వైస్ చైర్మన్ కాల్వ నరేష్, డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్, ఏఎంసి సెక్రెటరీ సురేష్, గణేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలవిహార్ పార్క్ సుందరీకరణ

-పనులను పరిశీలించిన కార్పొరేటర్ పుష్పనగేష్

అభివృద్ధిపనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, అక్టోబరు 22, ప్రభాతవార్త:

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ సండేమార్కెట్ వద్ద ఉన్న బాలవిహార్ పార్క్‌లో 55లక్షల రూపాయలతో సుందరీకరణ పనులను బుధవారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగద్ద పుష్పనగేష్ అధికారులు, నాయకులతో కలిసి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ పార్క్‌లో ఇప్పటివరకు 3.50 కోట్ల రూపాయలతో గ్రావెల్ ఫిల్లింగ్, వాకింగ్ ట్రాక్, గజేబో, కాంపౌండ్, వాల్ రైజింగ్, గేట్లు, ఓపెన్ జిమ్, ప్లే ఆపరేటర్స్, యూబిడి ద్వారా గ్రీనరీ, ఎలక్రికల్ డిజైన్ పోల్స్, లైలింగ్, ఇన్ఫ్లెడ్, ఔట్లెడ్ గ్రానైట్ మార్బెల్, పార్క్ సైన్ బోర్డు, పెయింటింగ్ తదితర అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పనులను పరిశీలించి నెలరోజుల్లో పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. నెలరోజుల్లో పనులుపూర్తిచేయించి మంత్రి, ఎమ్మెల్యేలచే ప్రారంభిస్తామని, అందుకు అధికారులు తమవంతు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డిఈ కృష్ణవేణి, ఏఈ దివ్య, యుబిడి మేనేజర్ మానస, సానిటేషన్ సూపర్‌వైజర్ కేశవులు, నాయకులు సిఎం మల్లేశ్, పీటర్, సామ్రాట్, బైకన్, నవీన్‌యాదవ్, శ్రీశైలంముదిరాజ్, ఎల్వర్తి మల్లేష్, నవీన్‌గౌడ్, మల్లేష్, నాగభూషణం, రమేష్, హన్మంతు, ఉమసేన తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా సంగ్రామ్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

నాగల్‌గిద్ద, అక్టోబరు 22, ప్రభాతవార్త:

మండలతహసీల్దార్‌గా సంగ్రామ్‌రెడ్డి బుధవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. రామచంద్రాపురం తహసీల్దార్‌గా విధులునిర్వహించిన సంగ్రామ్ రెడ్డిని నాగల్‌గిద్ద మండలానికి అధికారులు బదిలీచేయడంతో నాగల్‌గిద్దలోని తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయానికి చేరుకున్న సంగ్రామ్‌రెడ్డిని తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతంపలికి అభినందించారు.

సిసిఐ పత్తి కొనుగోలు ఆలస్యం..

-దళారులకు కానులు కురిపిస్తున్న రైతులు

మంజిత్ కాటన్ మిల్‌లో పత్తి కొనుగోలు చేస్తున్న దృశ్యం

సదాశివపేట, అక్టోబరు 22, ప్రభాతవార్త:

సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ఆలస్యం అవుతున్న కొద్దీ రైతుల అవసరాలను దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. సిసిఐ ద్వారా పత్తి నాణ్యతనుబట్టి దళారులు 6500 రూపాయల వరకే కొనుగోలు చేస్తున్నారు. టన్ను పత్తికి రైతు 15వేల రూపాయలు నష్టపోవాల్సి వస్తుంది. సదాశివపేటలో 3కాటన్ మిల్లులకుగాను రెండుకాటన్‌మిల్లులు ఇంకా తెరుచుకోకపోగా మంజిత్ కాటన్ మిల్లు మాత్రం రైతుల అవసరాలను సొమ్ముచేసుకుంటుంది. అధికతేమపేరుతో మంజిత్‌కాటన్‌మిల్లు యాజమాన్యం రైతును నిండుగాముంచుతుంది. ఈవిషయమై సంబంధిత అధికారులను వివరణకోరగా తక్కువధరకు కొంటున్న యాజమాన్యానికి మేము ఏమీచేయలేమని, వారికి 24గంటలు మిల్లు నడుపుకోవడానికి పర్మిషన్ ఉందని అన్నారు. వారి అవసరాలకు తక్కువధరకు రైతు పత్తిని అమ్ముకుంటే మేమేమిచేయగలమని అన్నారు. ఈవిషయమై యాజమాన్యాన్ని వివరణకోరగా, మాకు ఎవరిపర్మిషన్ అక్కరలేదని మా ఇష్టంవచ్చినధరకు తీసుకుంటామని ఎవరికీ భయపడే పనిలేదని దురుసుగా జవాబు ఇచ్చారు. సిసిఐ పత్తి కొనుగోలు ఆలస్యంవెనుక ప్రైవేట్‌కంపెనీల హస్తం ఉండవచ్చని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం వెంటనేస్పందించి రైతులను ఆదుకోవాలని మంజీరా రైతుసంఘం నాయకుడు తుమ్మలపల్లి పృథ్వీ రాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

గుమ్మడిదల, అక్టోబరు 22 ప్రభాతవార్త:

కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం ఆపార్టీ నాయకులు బాధిత కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు మాట్లాడుతూ అన్నారం, దోమడుగు, గుమ్మడిదల, రామ్‌రెడ్డిబావి గ్రామాలకు చెందిన పేదకుటుంబాలకు చెందినవారికి సిఎం రిలీఫ్ ఫండ్ రూ.2,50,000 చెక్కులను అందివ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు ఆత్మకమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, మాజీ ఎంపిటిసి నాగేందర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవంబరులో జడ్పిహెచ్ఎస్ వజ్రోత్సవాలు

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

రామచంద్రాపురం, అక్టోబరు 22, ప్రభాతవార్త:

నవంబరు మాసంలో రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేసి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాలలో వజ్రోత్సవాలను నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం పాఠశాలను కార్పొరేటర్ బూరుగద్ద పుష్పలత, మండల విద్యాధికారి పిపి రాథోడ్‌లతో కలిసి పాఠశాలను సందర్శించి వజ్రోత్సవాల ఏర్పాట్లపై చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యను అందుకున్న అనేకులు నేడు వివిధరంగాల్లో ఉన్నతస్థానాల్లో స్థిరపడ్డారన్నారు. వజ్రోత్సవాలను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో పూర్తిస్థాయిలో పచ్చదనం పెంపొందించాలని జిహెచ్ఎంసి హార్టికల్చర్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. విద్యార్థులకు మంచినీటిని అందించేందుకు ఏర్పాటు చేసారు.

24 నుంచి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు

సిర్గాపూర్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు ఈనెల 24వ తారీఖునుంచి పాఠ్యపుస్తకాలు (రెండవవిడత) పంపిణీచేసేందుకు పాఠశాలల ఉపాధ్యాయులకు బుధవారం పాఠ్యపుస్తకాలను అందచేశారు. రానున్న రెండు రోజుల్లో పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు చేరేలా చర్యలు తీసుకున్నారు.

టిఎస్‌డబ్లుఆర్ఈఐఎస్‌ను సందర్శించిన ఎంపిడిఓ...

మండలపరిధిలోని సుల్తాన్‌పూర్‌లోని టిఎస్‌డబ్లుఆర్ఈఐఎస్ పాఠశాలను బుధవారం ఎంపిడిఓ శారదాదేవి సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరును, వంటగదిని, పరిసరాలను, శానిటేషన్‌లను ఎంపిడిఓ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఎంపిడిఓ సహపంక్తి భోజనం చేశారు.

విజయవంతంగా మెగా రక్తదాన శిబిరం

మనూర్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన మనూర్‌లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో బుధవారం సిద్దారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సిద్దారెడ్డి యువసేన ఆధ్వర్యంలో మెగా రక్తదానశిబిరం నిర్వహించారు. గత 9సంవత్సరాలుగా సిద్దారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు సిద్దారెడ్డి యువసేన బాధ్యులు పేర్కొన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని వందలాదిమంది యువకులు స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తదానంచేయడం ఆనందంగా ఉందని, రక్తదానం మరోప్రాణానికి దానం అని సిద్దారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నర్సింగ్ చౌహాన్, బ్లడ్ బ్యాంక్ అధికారి విజయకుమార్, సిద్దారెడ్డి యువసేన సైతన్యం బాధ్యులు పాల్గొన్నారు.

నర్సాపూర్ పోలీస్‌స్టేషన్లో ఓపెన్‌హౌస్

-పోలీస్ సేవలపై విద్యార్థులకు అవగాహన

పోలీస్‌విధులపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి

నర్సాపూర్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

నర్సాపూర్ పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని పలుపాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్ పనితీరును వివరిస్తూ పోలీసుల విధులు, కర్తవ్యాలను తెలియజేశారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ నుండి పొరులు పొందాల్సిన సేవల గురించి క్లుప్తంగా వివరించారు. ఈమేరకు డయల్ 100, షీ టీం, సైబర్ క్రైమ్, వివిధరకాల ఆయుధాల పనితీరును, విహెచ్ఎఫ్ సెట్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతేగాక విద్యార్థుల జీవితంలో సాధించవలసిన అంశాలపై చదువు ప్రాముఖ్యత గురించి ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి విద్యార్థినీవిద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డితోపాటు పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రిన్సిపాల్ సహకారంతో అల్పాహారం

అల్లాదుర్గం, అక్టోబరు 22, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని జూనియర్ కళాశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు కళాశాలల ప్రిన్సిపాల్ తనస్వంత ఖర్చులతో అల్పాహారం అందించడం ప్రారంభించారు. విద్యార్థులకు నిత్యం రాగి జావ, ఓట్స్, బార్లీ జావ, మక్కా ఘట్కా, జొన్న ఘట్కా లాంటి అల్పాహారం అందించనున్నట్లు ప్రిన్సిపాల్ సత్తయ్య పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈసందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కచరి బ్రహ్మం విద్యార్థులకు పుస్తకాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో మా ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు పవిత్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయిపల్లి విద్యార్థులకు టిఫిన్ బాస్కెట్‌ల పంపిణీ

మనూర్, అక్టోబరు 22, ప్రభాతవార్త:

మండలపరిధిలోని రాయిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు యూత్ ఫర్ హ్యూమానిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టిఫిన్ బాస్కెట్‌లు, వాటర్ బాటిళ్లను బుధవారం పంపిణీచేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధిని పురస్కరించుకుని పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు యూత్ ఫర్ హ్యూమానిటీ అసోసియేషన్ బాధ్యులు పేర్కొన్నారు. పాఠశాల అవసరాలను తీర్చడానికి ముందుకు వస్తున్న యువతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలమ్మ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు టిఫిన్‌బాక్స్, వాటర్‌బాటిళ్లు అందచేసిన దాత అజర్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అసోసియేషన్ సభ్యులు జాకీర్, అమీర్, అజర్, హశం, సంగమేష్, జహీర్, అసద్, ఎహ్మాన్, గ్రామస్థులు షఫీ, రవి తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో ఓపెన్ హౌస్ కార్యక్రమం

-విద్యార్థులకు పోలీసువిధులపై అవగాహన కల్పించిన ఎస్సై రాజు

కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాజు

వెల్దుర్తి, అక్టోబరు 22, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన వెల్దుర్తిలోని పోలీస్ స్టేషన్లో బుధవారం స్థానిక జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం స్థానిక ఎస్సై రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులు పాల్గొని విద్యార్థులకు పోలీస్‌శాఖ విధులు, పని విధానాలు, పోలీసులరికార్డులు నిర్వహణ గురించి వివరంగా తెలియజేశారు. అలాగే పోలీస్‌శాఖలు సబ్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్, హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోంగార్డులబాధ్యతలు, కర్తవ్యాలు ఎలా ఉంటాయో విద్యార్థులకు వివరించారు. నేరాల రకాలు, వాటి దర్యాప్తు విధానం, పోలీస్‌స్టేషన్‌లో జరిగే పనితీరును విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రత్యక్షంగాపీక్షి ంచారు. ఈసందర్భంగా విద్యార్థులకు పోలీస్ విధులు, నేరాలనిరోధం, ప్రజలభద్రతకు పోలీసులుచేసే సేవల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది. జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్యతోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసహాయం అందించిన కెజెఆర్ ఆనం కృష్ణారెడ్డి

పటాన్‌చెరు, అక్టోబరు 22, ప్రభాతవార్త:

పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీరప్ప బస్తీకిచెందిన శంకర్ (వయస్సు 19), 15 రోజులక్రితం దుర్గాభవానిమాల ధరించి, తులజాభవాని అమ్మవారి దర్శనానికి వెళ్తూ ప్రమాదానికి గురై, ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. శంకర్ తండ్రి రమేష్‌ది రోజువారీ కూలీ(దినసరికూలీ)వని చేసుకునే స్థితి. ఈవిషయం తెలుసుకున్న బిజెపి పట్టణ అధ్యక్షుడు, బొల్లారం కెజెఆర్ ఆనం కృష్ణారెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. గాయపడిన శంకర్‌ను, బాధలో ఉన్న ఆ తల్లిదండ్రులను ఓదార్చి, తనవంతు సహాయంగా రూ.10,000లు ఆర్థిక సాయం అందించి, ఆ కుటుంబానికి ధైర్యం తెలిపారు.